విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 08 అక్టోబరు 2025 8 పేజీలు

భూగర్భ జలాలు పెంచాలి

కలెక్టర్ రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో భూగర్భ జలాలను పెంచాలని, జల మట్టం మరింత పెరిగేలా గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాళికతో పాటు గ్రామాల వారీగా వాటర్ డిమాండ్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ భూగర్భ, జల వనరుల శాఖ, డ్వామా, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాళికల రూపకల్పనపై సమీక్షించి తగు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భూగర్భ జలాలు పెరగడానికి గ్రామ స్థాయిలో వాటర్ మేనేజ్మెంట్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకొని 20 మీటర్ల కంటే ఎక్కువ భూగర్భ జల మట్టం ఉన్న గ్రామాల్లో మరియు 8 నుండి 20 మీటర్ల భూగర్భ జల మట్టం ఉన్న గ్రామాల్లో ఏ ఏ చర్యలు చేపడితే భూగర్భ జల మట్టం పెరిగే అవకాశం ఉంటుందో పరిశీలన చేసి వాటర్ మేనేజ్మెంట్ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని 799 ఇరిగేషన్ ట్యాంక్స్‌లో మరియు సంబంధిత ఫీడర్ ఛానెల్స్‌లో ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానిస్తూ పూడికతీత పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనుగుణంగా నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, డ్వామా అధికారులను ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వాటర్ సోర్స్, వాటర్ డిమాండ్‌పై సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజలకు అవసరమైన తాగునీరు అందించేలా గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. వాటర్ మేనేజ్మెంట్ పై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఎస్.ఈలు వరలక్ష్మి, బాల శంకర రావు పాల్గొన్నారు.

గాజాపై రక్తపాతం సృష్టిస్తున్న ఇజ్రాయిల్ దాడులు నిలిపి వేయాలి

- రక్తపాతాన్ని నిరసిస్తూ 21న శాంతి ప్రదర్శన
- వామపక్ష నేతల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న పాశవిక దాడులు మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తున్నాయని, పాలస్తీనా ప్రజలపై రక్తపాతం సృష్టిస్తున్న మారణకాండను తక్షణమే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. గాజాపై దాడులు ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఒంగోలు సుందరయ్య భవన్‌లో సీపీఐ, సీపీఎం సిపిఐ(ఎంఎల్), సిపిఎం(ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల సంయుక్త సమావేశం నిర్వహించారు. సమావేశంలో నేతలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై నరమేధం సృష్టిస్తూ, పసిపిల్లలు, మహిళలు, వృద్ధులను విచక్షణారహితంగా హతమారుస్తోందని

మిగతా 2 లో ...

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : కొండపి నియోజకవర్గంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో మంత్రి డా.స్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నూతన వాటర్ ట్యాంకల నిర్మాణం, శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాలపై మంత్రి చర్చించారు. నియోజకవర్గానికి మంజూరైన 66 శానిటరీ కాంప్లెక్స్ యూనిట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టంగుటూరులో పీఎం అజయ్ కింద రూ.45 లక్షలతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, జడ్పీ నిధులు రూ.25 లక్షలతో పొన్నలూరు రావులకొల్లు ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం వెంటనే మొదలు పెట్టాలన్నారు. నియోజవర్గంలోని 6 మండలాల్లో ఎక్కడ నీటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉంటూ ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే తక్షణమే పరిష్కరించాలని మంత్రి వీరాంజనేయస్వామి అన్నారు.

పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని మరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రముఖ ఎన్నారై కాసు చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాసు వెంకటేశ్వర్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. మంగళవారం మర్రిపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి చేతులు మీదుగా నగదు బహుమతులను అందజేశారు. మరిపాలెం పాఠశాలలో 600 మార్కులకు 550 మార్కులు సాధించిన కే సాయి ప్రియ 10,000, నగదు రెండు 5 28 మార్కులు సాధించిన ఎన్ దీప్తికి 7500, కే శ్వేతకు 5వేల రూపాయల నగదును అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాసు వెంకటేశ్వర్ రెడ్డి దాతృత్వం గొప్పదని ఇటువంటి బహుమతులు ఇవ్వడం పట్ల విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మధ్యలో రాణించగలరన్నారు. పార్వతీపురం పాఠశాల హెచ్ఎం స్థాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాసు వెంకటేశ్వర్ రెడ్డి పాదిలి కొనకనమిట్ల మండలాల్లో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు గురించి కొనియాడారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : రామాయణం రూపశిల్పి శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం స్థానిక కందుకూరు రోడ్డులోని డీ.వి.పార్కులో వాల్మీకి/బోయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామాయణ మహాకావ్యాన్ని రచించి సత్యం, ధర్మం, ఆదర్శ జీవనానికి మార్గదర్శకుడైన వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చల్లా సుబ్బారావు, తుడొడ్డి వెంకటేశ్వర్లు, మద్ద మల్లికార్జున, మద్ద రమణయ్య, గద్దిరాల నరసింహారావు, సుర్తినేని రమణయ్య పాల్గొన్నారు.

గిరిజనులకు రుణాలు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం

గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయకార్యదర్శి శ్రీనునాయక్

విశాలాంధ్ర - బాపట్ల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార దాటుతున్న గిరిజనులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం అయిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ చెప్పారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు కార్పొరేషన్లను పునరుద్ధరిస్తామని, గిరిజన ప్రజల ఆర్థిక స్థితిగతులను మారుస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. ఎటువంటి పూచీకత్తులు లేకుండా గిరిజన ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి సుమారు రూ. 5 లక్షల రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా చేయకపోతే, సిపిఐ, గిరిజన సమాఖ్య నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ నాయకులు టి.ఏడుకొండలు తదితరులున్నారు.

లక్ష్యాలు పూర్తి చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పంచాయితీ, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం, జాప్యం ఉండరాదని కలెక్టర్ చెప్పారు. 406 సామాజిక మరుగుదొడ్లు మొదటి విడతలో జిల్లాకు మంజూరు కాగా, 217 సామాజిక మరుగుదొడ్లు మాత్రమే నిర్మించడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 37 సామాజిక మరుగుదొడ్లు ఇప్పటివరకు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మండలాలవారీగా సమీక్షించారు. సత్వరమే నిర్మించాలని ఆయన సూచించారు. నూతనంగా జిల్లాకు మరో 342 సామాజిక మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. 171 సామాజిక మరుగుదొడ్లు నిర్మాణం ప్రారంభించకపోవడం ఏమిటని ఆరా తీశారు. ఇంజినీరింగ్ అధికారులు చురుకుగా పని చేయాలని సూచించారు. 4,242 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా నేటికీ పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. ప్రజలను చైతన్యపరిచి నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలను విస్మరించరాదన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు అన్ని పట్టణాలు, గ్రామాలలో యధావిధిగా కొనసాగాలన్నారు. 205 గ్రామాలలో స్వామిత్వ సర్వే జరుగుతుండగా, పురోగతి కనిపించకపోవడంపై ఆరా తీశారు. గ్రామాలలో సర్వే మరింత వేగం పెంచాలన్నారు. 45 గ్రామాలలో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ మేరకు వేగంగా సర్వే చేపట్టాలన్నారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్‌పై ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల తొమ్మిదో తేదీన జిల్లాస్థాయి ప్రదర్శన బాపట్లలో నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలోని విద్యార్థులకు వకృత్వ పోటీలు చేపట్టాలన్నారు. వాణిజ్యశాఖ అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో ఈ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించాలన్నారు. అక్టోబర్ 13న సెమినార్లు, స్వదేశీ ఉత్పత్తులపై ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలలో అవగాహన ప్రదర్శనలు చేయాలన్నారు. ఆప్కో, చేనేత రంగంలోని 230 ప్రాంతాలలో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి వచ్చిన 144 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, డిపిఓ ప్రభాకర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

49వ గంధ మహోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 12వ తేదీన స్థానిక సిఎస్ పురం రోడ్డులో గల హజరత్ మహబూబ్ సుభాని దర్గా 49వ గంధ మహోత్సవము నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం దర్గా వద్ద ఆహ్వాన పోస్టర్‌ను ఆవిష్కరించారు. దర్గా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ మీరా మొదిన్ మాట్లాడుతూ పామూరులో గత 48 సంవత్సరాల నుండి కులాలకు మతాలకు అతీతంగా జరుపుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని గంధమోత్సవ కార్యక్రమానికి భక్తులు అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. తెల్లవారు జామున 5 గంటలకు భక్తులకు గంధం, తాంబూలాలు, తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. దర్గా ప్రెసిడెంట్ షేక్ పులి ఖాసిం, ఉపాధ్యక్షులు షేక్ మీరా మొహిద్దీన్, ప్రధాన కార్యదర్శి కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, ట్రెజరీ షేక్ హాజీ గౌస్, కమిటీ సభ్యులు పత్తు మస్తాన్, (పులి) షేక్ నాయబ, డీజే షేక్ గౌస్ బాషా, షేక్ గయాజ్, షేక్ మహబూబ్ పీరా, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా పుల్లలచెరువు షాప్ 1 డీలర్‌గా పనిచేస్తున్న ఏ. వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. రేషన్ డీలర్ల సమావేశాన్ని స్థానిక తహసీల్దారు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చినందుకు యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఏరిక్షన్ బాబుకి తహసీల్దారు అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : శంకరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు బుధవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఈ కే అంకబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం, నూజిళ్లపల్లి, బల్లపల్లి, తూర్పు కంభంపాడు, గ్రామాల పరిధిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గాజాపై రక్తపాతం సృష్టిస్తున్న ఇజ్రాయిల్ దాడులు నిలిపి వేయాలి

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా ఖండించారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ నేరానికి తెరలేపిందని, ఆసుపత్రులు, పాఠశాలలు,నిర్వాసితుల శిబిరాలు బాంబుల వర్షంలో మునిగిపోయి మానవతా విలువలు మంటగలిసాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 67 వేలకుపైగా పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది గాయపడ్డారని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన గాజా నగరం ఇప్పుడు శిథిలావస్థలో స్మశానాన్ని తలపిస్తుందన్నారు. ఆకలి కేకలు బాంబుల దాడుల మధ్య గాజా ప్రజలు జీవనమరణ పోరాటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇజ్రాయిల్ క్రూరత్వం వెనుక అమెరికా సామ్రాజ్యవాదం నిలబడి ఉందని. ప్రపంచమంతా ఈ దారుణాన్ని వ్యతిరేకిస్తున్నా, అమెరికా మాత్రం మానవత్వాన్ని పక్కనబెట్టి ఇజ్రాయిల్ వైపు నిలుస్తోందని. ఇది ప్రపంచ శాంతికి ముప్పుఅని నాయకులు విమర్శించారు. ఈ చర్యలను నిరసిస్తూ వామపక్షాలు శాంతికాముకులను, ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొనిగాజా ప్రజలకు సంఘీభావం ప్రకటిస్తూ, అక్టోబర్ 21న అద్దంకి బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు శాంతి ప్రదర్శన నిర్వహించాలని తీర్మానం చేశారు. తొలుత గాజా యుద్ధంలో మరణించిన ప్రజలకు సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎం.ఎస్. సాయి, సిపిఎం(ఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు ఆర్. మోహన్, సిపిఎం నాయకులు జి.వి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఐ(ఎంఎల్) నాయకుడు పరిటాల కోటేశ్వరరావు, ఎం.ఎల్. న్యూ డెమొక్రసీ నాయకులు చొప్పర జాలన్న, ఎల్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : వన్య ప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బేస్తవారిపేట రేంజి పరిధిలోని శింగరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అడవులు, వణ్యప్రాణుల సంరక్షణ వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.ఆనందరావు, బేస్తవారిపేట రేంజ్ ప్రత్యేకాధికారిణి జి.ఉమాదేవి, అల్లీనగరం సెక్షన్ ఫారెస్ట్ బీట్ అధికారులు వీవీ రమణ, డి.మౌలాలి, ఎన్ క్రాంతి తేజ, డి.లక్ష్మీ నారాయణ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాత మార్కెట్ స్థలంపై ప్రైవేట్ పెత్తనం ఎందుకు?

- నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలి
- ప్రజా ఆస్తులను రక్షించాలని వామపక్ష నేతల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో ఉన్న పాత మార్కెట్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, మాట్లాడారు. ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయలు విలువైన ఆస్తిని ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసం వదులుకోవడం ప్రజా ప్రయోజనాలకు తిలోదకాలు ఇచ్చేదిగా పేర్కొన్నారు.ప్రపంచ బ్యాంకు సంస్కరణల పేరుతో పట్టణ భూములను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే విధానాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. గత 15 ఏళ్లుగా ఖాళీగా ఉన్న పాత మార్కెట్ స్థలాన్ని, ఎలాంటి చర్చ లేకుండా, గత నెల 12వ తేదీన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి, కేవలం ఐదు రోజుల్లో టెండర్లు పిలవడం వెనుక ఏ శక్తులు ఉన్నాయో ప్రకటించాలని నేతలు డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన నగరపాలక సంస్థే ఇప్పుడు ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం దారుణమని వ్యాఖ్యానించారు. ఒంగోలు నగర నడి బొడ్డులో ఉన్న ఈ 83 సెంట్ల విలువైన స్థలంలో నగరపాలక సంస్థే స్వయంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ భవనాన్ని చిరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చి స్థిరమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. పీపీపీ తీర్మానాన్ని తక్షణమే రద్దు చేసి, నగరపాలక సంస్థ స్వయంగా నిర్మాణం చేపట్టాలి, అని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు జి. రమేష్, తంబి శ్రీనివాసులు, టీ. మహేష్, సయ్యద్ హుస్సేన్, బి.వి.రావు, నగర అభివృద్ధి కమిటీ నాయకులు మారెళ్ళ సుబ్బారావు, టీ. భక్త సింగ్ రాజు, సిపిఐ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, కారుమూడి నాగేశ్వరరావు, సూదనగుంట శ్రీనివాసరావు, కోసూరి వెంకటేశ్వర్లు, నూనె మోహన్ రావు, ఏ.వై.రెడ్డి, సుందరం, కల్లూరి లక్ష్మయ్య, సిద్ధయ్య, మన్నం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో క్రిష్ణ కిశోర్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో ఉంటున్న చిన్నావుల మోహన్ రెడ్డి శ్రీమ పద్మావతిల కుమార్తె వివాహంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని వధూవరులు అయిన వెంకట రూపాదేవి గణేష్ రెడ్డిలను ఆశీర్వదించారు. వీరితో పాటుగా సహదేవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, గుర్రం దానియేలు కోడి శ్రీరామ్ రెడ్డి ఎడమకల్లు మాజీ సర్పంచ్ గురుస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వద్దిమడుగులో పోలేరమ్మ ఉత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వద్దిమడుగు గ్రామంలో మంగళవారం పోలేరమ్మ దేవతకు గ్రామస్తులు ఉత్సవం నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ బండ్లు కట్టి ఊరేగింపుగా ఆలయ వద్దకు చేరుకొని పూజలు చేశారు. కుంకుమ పండ్లను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి భక్తి చాటుకున్నారు. మహిళలు పొంగళ్ళు పెట్టి కుంకుమ పసుపు సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర - సింగరాయకొండ : ప్రకాశం జిల్లా అద్దంకిలో 69వ స్కూల్ గేమ్ సెలక్షన్ స్కేటింగ్ పోటీలలో సింగరాయకొండలోని స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి అయిన దక్ష బక్షి డిస్ట్రిక్ట్ లెవెల్ రెండవ ప్రైజ్ సాధించి స్టేట్ లెవెల్లో ఎంపికైనట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ డా.గీతా రాణి మంగళవారం స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన దక్షబక్షి అభినందన కార్యక్రమంలో డా.గీతా రాణి మాట్లాడుతూ దక్ష స్కేటింగ్ తో పాటు కరాటే లో కూడా రాణిస్తున్నాడని, నేటితరం విద్యార్థులు విద్యాతో పాటు క్రీడలో కూడా తమ ప్రతిభను చాటేలా ప్రోత్సహిస్తున్నామని ఆమె తెలిపారు.

9న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకరమెట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల పనితీరుపై సమీక్ష జరుగుతుందని, సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరుకావా ఆమె కోరారు.

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం స్థానిక జిల్లా విశాలాంధ్ర పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్ కాంపిటేషన్లో నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే సుజాత, విద్యాశాఖ అధికారులు ఈ రవిచంద్ర బాబు, శ్రీ హరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో ధర్నాలో ఏపీటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-సిఎస్ పురం : 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగిన రాష్ట్ర స్థాయి ధర్నాలో సియస్‌పురం ఏపిటీఎఫ్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా, ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డిఏ బకాయిలు ఏవి విడుదల కాలేదని, ఆర్థికపరమైన సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకు పోయాయని, ఉద్యోగ ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను తక్షణమే విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సి యస్ పురం నాయకులు డి.సుబ్బరాయుడు, కె.చెన్నయ్య, యస్ వహీద్, జి.లక్ష్మణ్ కుమార్, ఈ చాంద్ బాషా, హమ్మద్, దండే శ్రీనివాసులు, బి.చిన్న నారాయణ, సయ్యద్ ఖాజా రహంతుల్లా, జె సుబ్బారావు, రామక్రిష్ణ, ఇండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంఆర్ కంపెనీ ప్రతినిధులతో చర్చల విఫలం

విశాలాంధ్ర -చీమకుర్తి: గ్రానైట్ సీనరేజ్ విషయంపై ఏ.ఎం.ఆర్. కంపెనీ ప్రతినిధులతో గ్రానైట్ క్వారీ యజమానులు, పాలిషింగ్ ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులుతో కలిసి గ్రానైట్ క్వారీ ఆఫీసులో మంగళవారం చర్చలు జరిపారు. ఈ రెండో దఫా చర్చల్లో కూడా చర్చలు విఫలమైనట్లు తెలుస్తుంది. సీనరైజ్ విషయంలో ఏఎంఆర్ గ్రూప్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో మైనింగ్ స్లాబ్ సిస్టం నుంచి ఒక రూపాయి కూడా కట్టే అవకాశం లేదని గ్రానైట్ ప్రతినిధులు తేల్చి చెప్పడంతో ఏఎంఆర్ గ్రూప్ ప్రతినిధులు కంపెనీ మేనేజర్ దృష్టికి ఇదే విషయాన్ని తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ క్రిష్ణ సాయి గ్రూప్ నుంచి శిద్దా భరత్, ఆనంద్ గ్రానైట్ నుంచి కృష్ణ, కే.ఎన్.బి.రవి, చలువాది బదరీ నారాయణ, గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీ యజమానులు అసోసియేషన్ నుండి కాట్రగడ్డ రమణయ్య, లగడపాటి శ్రీను,వెంకట్రావు, బుల్లిబ్బాయి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నల్ల బర్లి పొగాకు సాగు నిషేధం

తహసీల్దార్ గద్దల రజిని కుమారి

విశాలాంధ్ర-కురిచేడు : జీవో నెంబర్ 740 ప్రకారం నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధమని రైతులు ఎవరు సాగు చేయవద్దని మండల తహసీల్దార్ జి.రజిని కుమారి మంగళవారం తెలిపారు. కురిచేడు మండలంలోని కురిచేడు గ్రామంలో గల పొగాకు నర్సరీలను మండల టాస్క్ ఫోర్స్ కమిటీ మండల తహసీల్దార్, మండల రజిని కుమారి వ్యవసాయ అధికారి, సంపత్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ సందర్శించడం జరిగింది. పొగనారు సాగు చేసినటువంటి రైతులతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు 740 జీవో ప్రకారం నల్ల బర్లీ పొగాకు సాగు పూర్తిగా నిషేధమని, తెల్లబర్లి పొగాకు కంపెనీ వాళ్లు అగ్రిమెంటు ఉంటే మాత్రమే రైతులు సాగు చేయవలెనని తెలిపారు. అలాగే నర్సరీ యాజమాన్యాలు కూడా కంపెనీ వాళ్ళ ఇచ్చేటువంటి రసీదు ఇస్తేనే రైతులకు పొగనారు ఇవ్వవలెనని తెలియజేశారు. రైతులు పొగాకు పంట అంతర్జాతీయ మార్కెట్లో ధరలు హెచ్చుతగ్గులు అయినప్పుడు రేటు తగ్గుతుంది కాబట్టి ప్రత్యామ్నాయ పంటలు అయినటువంటి మొక్కజొన్న, మినుము శనగ, పెసర పంటలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండలంలోని రైతులు పొగాకు కంపెనీ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

అంతరిక్ష వారోత్సవాల్లో స్పేస్ వాక్

- క్విస్ విద్యాసంస్థలు, ఇస్రో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ శ్రీనివాసరావు
- కార్యక్రమంలో పాల్గొన్న క్విస్ స్కూల్, కళాశాల, నవోదయ విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్), ఇస్రో, ఒంగోలు క్విస్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలులో అంతరిక్ష వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం అంతరిక్ష నడక (స్పేస్ వాక్)ను నిర్వహించినట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. ఒంగోలులోని ఎస్పీ ఆఫీస్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు, షార్ డిప్యూటీ డైరెక్టర్ గోపీకృష్ణ, క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. క్విస్ కళాశాల విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, నవోదయ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని భారత్ మాతాకీ జై, ఇస్రో గొప్పదనం గురించి, అంతరిక్ష పరిశోధనల గురించి నినాదాలు చేశారు. ఇస్రో ప్రయోగించే రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలను ఊరేగించారు. అనంతరం మాట్లాడిన డీఎస్పీ శ్రీనివాసరావు ... అంతరిక్ష పరిశోధనలు, రాకెట్లు వాటి పనితీరు ప్రజలకు, విద్యార్థులకు తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం మాట్లాడిన షార్ డిప్యూటీ డైరెక్టర్ గోపీకృష్ణ... విద్యార్థులతో పాటు సామాన్య ప్రజానికానికి అంతరిక్షం, అంతరిక్ష పరిశోధనలు, వాటి వల్ల మనకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో స్పేస్ వాక్ నిర్వహించినట్లు చెప్పారు. s అంతరిక్ష ప్రయోగాలపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా షార్ ఇలాంటి కార్యక్రమం చేయడం అందరికీ చాలా ఉపయోగకరమని, ముఖ్యంగా విద్యార్థులకు రాకెట్ పనితీరు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వేదిక అవ్వడం గర్వకారణంగా ఉందని అన్నారు. క్విస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఇది రెండో సారని, మళ్లీ మళ్లీ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా, గర్వంగా కూడా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ ర్యాలీలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్, వరల్డ్ స్పేస్ వీక్ - 2025 ఒంగోల్ సబ్ కమిటీ ఛైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రటరీ ఆదిత్యఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి షార్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్

అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా 8వ తారీఖు బుధవారం క్విస్ కళాశాలలో జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈఎస్ పద్మకుమార్, ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 8వ తేదీన 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు అంతరిక్షం అంశంపై డ్రాయింగ్ పోటీలు, 9వ తేదీన 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ పోటీ నిర్వహించనున్నారు. దాంతో పాటుగా 8, 9 తేదీల్లో కళాశాల విద్యార్థులకు టెక్నికల్ ఎక్స్ పో నిర్వహించనున్నారు. విద్యార్థులకు అంతరిక్షం, అక్కడి పరిస్థితులు, శాటిలైట్లు, ఇస్రో లాంచ్ వెహికల్స్ అంశాల గురించి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నారు.

ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు రూడ్ సెట్ సంస్థలో ఈనెల 21వ తేదీ నుంచి 31 రోజుల పాటు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నందు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ఒంగోలు జిల్లా గ్రామీణ ప్రాంతాలకూ చెంది ఉండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు కలిగి ఉండవలెను. శిక్షణ కాలంలో భోజనం, వసతి ఉచితంగా కల్పించ బడునని తెలిపారు. మరిన్ని వివరాలకు పేరు నమోదు కొరకు సెల్ నంబర్ 83099 15577ను సంప్రదించాలని కోరారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర -తాళ్లూరు: మండలంలోని ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో మంగళవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తాళ్లూరు వికె ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ అజిత, మండల విద్యాశాఖాధికారి -1 గురజాల సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీఓ నాగ మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి షహనాజ్ వేగ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమా మాధవి పాల్గొని గూడ్స్ సర్వీస్ టాక్స్ తగ్గించటం వలన సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు కలిగే ప్రయోజనాలు తెలుసు కోవాలని, విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి, కొనుగోలు సమయంలో మోస పోకుండా ఉండాలని చెప్పారు. వ్యాపారుల వద్ద ఎవైనా అవకతవకలు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం పొందాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

- ఎంపీపీ తాటికొండ

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా ఉచిత వైద్యశిబిరం జిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. తాళ్లూరు రైతు సేవా కేంద్రం-1లో మంగళవారం ఒంగోలు జిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారం భించారు. 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సిఫార్సు చేసారు. ఎంపీడీఓ రజిత, ఎంఈఓ -1 సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీఓ నాగ మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగం, పంచాయితీ సిబ్బంది, జిమ్స్ ఆప్తామిస్ట్ విభాగంకు చెందిన నిపుణులు సాయిరాం, రాఘవి, కుసుమలు పాల్గొన్నారు.

పట్టు కోల్పోతున్న బీజేపీ : శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు : ఓట్లదొంగ గద్దె దిగు అనే నినాదంతో ప్రజల మద్దతు కోరుతూ కొండెపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ టంగుటూరు మండలం ఆలకూరపాడు అనంతవరం గ్రామాలలో జరిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోడ్ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా కొండెపి నియోజకవర్గంలో తాము ప్రజల మద్దతు కోరుతున్నామని ప్రజలు కూడా నరేంద్ర మోడీ పట్ల విసిగి వేసారి పోయి ఉన్నారని కేవలం దొంగ ఓట్లు లక్షలలో చేర్చుకొని తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. సంతకాల సేకరణలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం బిజెపి పట్టు కోల్పోతుంది అన్న చెప్పడానికి ఇదే నిదర్శనం అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి శశి కుమార్ టంగుటూరు మండల నాయకులు గంగుల పోలయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మహేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు దావీదు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఈ - పంట నమోదు వివరాలు పరిశీలన

విశాలాంధ్ర -తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడులో మంగళవారం ఈ - పంట నమోదు సూపర్ చెక్‌ను వ్యవసాయాధికారి ప్రసాద రావు నిర్వహించారు. బొద్దికూరపాడు, వెలుగు వారి పాలెంలలో ఈ - పంట నమోదు వివరాలు, వర్షాధారితం, బోరు వంటి వివరాలు సూపర్ చెక్ నిర్వహించి వివరాలు రాబట్టారు. పొరపాటున పంట వివరాలు, విస్తీర్ణాలు, రైతు వివరాలు తప్పుగా నమోదు అయితే సరిచేయటం వీలు కాదని రైతులకు వివరించారు. వీఏఏలు బాధ్యతగా నమోదు చెయ్యాలని సూచించారు. వీఏఏ ఆదినారాయణ రైతులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై బూటుతో దాడి అమానుషం

విశాలాంధ్ర-దొనకొండ: సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై న్యాయవాది బూటుతో దాడి చేయటం అమానుషమని ఎంఆర్‌పీఎస్ దండోరా రాష్ట్ర అధ్యక్షులు గుంటు పోలయ్య, రైల్వే పింఛనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.జయరాజు తెలిపారు. స్థానిక రైల్వే ఆవరణలో దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమూర్తి గవాయి దళితుడు కావటంతో అగ్ర కులానికి చెందిన న్యాయవాది ఇంతటి ఘాతుకానికి పాల్పడటాన్ని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అతని సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయించి జైలుకు పంపించాలని, అంతర్జాతీయ న్యాయ స్థానం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గుంటు పోలయ్య, బి.జయరాజు, యం.ధర్మారావు, వి.ఆశీర్వాదం, ఎన్.రాములు, జె.నాగయ్య, విజయానందం, క్రిస్టఫర్, కె.కరుణాకర్, సాల్మన్, పాపారావు, కాలేబ్ తదితరులున్నారు.

ఉపాధి శ్రామికులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: ఉపాధి శ్రామికులు ఈకేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని ఏపీఓ కళ్యాణి తెలిపారు. మండలంలో మొత్తం 12,281 జాబ్ కార్డులలో 22,322 మంది శ్రామికులు పని చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు ఇప్పటికే 3814 మంది శ్రామికులకు ఈకేవైసీ చేశారని, మిగిలిన వారు ఉపాధి సిబ్బందికి సహకరిస్తే మరో నాలుగు రోజుల్లో పూర్తి చేయవచ్చన్నారు. ఈకేవైసీ చేయటం ద్వారా ఈ పథకంలో అక్రమాలను అరికట్టి పనిచేసే ప్రదేశంలోనే హాజరు తీసుకోవచ్చన్నారు. త్వరలోనే ఉపాధి పనులు ప్రారంభమవనున్నట్లు ఏపీఓ తెలిపారు.

మురికిమల్ల పాఠశాలకు అవార్డు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మురికిమల్ల పాఠశాల స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా స్థాయిలో గిరిజన సంక్షేమ శాఖ యందు మొదటి స్థానంలో ఎన్నిక కాబడినది. మంగళవారం ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం కార్యక్రమంలో భాగంగా గౌరవ కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా వారు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.బయన్నని దూశాలవతో సత్కరించి మెమెంటో అందచేయటం జరిగింది. ఉపాధ్యాయ సంఘాలు బంధువులు మిత్రులు అభినందించారు.

అనారోగ్యంతో సైనికుడు మృతి

విశాలాంధ్ర - గిద్దలూరు : కృష్ణంశెట్టిపల్లె గ్రామానికి చెందిన దాసరి చిన్న తిరుమలయ్య ఆర్మీలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుమలయ్య భౌతికాయాన్ని స్వగ్రామానికి చేర్చి మంగళవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. 15 సంవత్సరాలు ఆర్మీలో పనిచేస్తూ కొంత అనారోగ్య కారణాల వల్ల గుంటూరులో చికిత్స పొందుతూ మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. తిరుమలయ్య భక్త దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. సైనికుడి సతీమణిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. తమ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

రేపల్లెలో కోర్టు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-రేపల్లె : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై న్యాయవాది రాకేష్ అనుచిత ప్రవర్తనను నిరసిస్తూ రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరణ చేసి తాలూకా సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి బెంచ్ వద్ద ఒక కేసులో వాదనలు జరుగుతున్న సమయంలో సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై కోర్టు హాల్లో బిగ్గరగా కేకలు వేస్తూ చెప్పు విసరడానికి చేసిన అప్రాజస్వామిక విధానాన్ని రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయ వాదులు ముక్తకంఠంతో ఖండించారు. జరిగిన సంఘటనను నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించిన అనంతరం తాలూకా సెంటర్లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లా డుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమేనని బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతున్నటువంటి న్యాయమూర్తి పై ఒక న్యాయవాది దురుద్దేశంతో వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇటువంటి సంఘటనలు సభ్య సమా జానికి మాయని మచ్చగా మిగిలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అండ్ బెంచ్ రిలేషన్స్‌ను నిబంధనలకు అనుగుణంగా పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. రేపల్లె బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు, మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాదులు దారంసాంబశివరావు,కర్రా ఐజాక్, న్యాయవాదులు గుంటూరు విజయ కుమారి, కట్టుపల్లి కాకమ్మ, ఎం వెంకటేశ్వరరావు, గుడిపల్లి రవి, గురిందపల్లి రామారావు, నాలాది పోతురాజు, రేవు నాగరాజు, గుమ్మడి కుమార్ బాబు, మునిపల్లి సుబ్బయ్య, కర్రా జయరావు, నల్లూరి వెంకటేశ్వర రావు, దోవా రమేష్ రాంజీ పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి జయంతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : రామాయణం వంటి మహాకావ్యం రచన కర్త, సంస్కృతంలో ఆది కవిగా పేరుగాంచిన వాల్మీకి మహర్షి జయంతిని సంతమాగు లూరు శాఖ గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన స్థానికులు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్లు అందజేత

విశాలాంధ్ర-ఇంకొల్లు : మండలంలోని గ్రామ ఏఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దుద్దుకూరు గ్రామ వికాస్ సొసైటీ ప్రెసిడెంట్ చెన్నుపాటి జనార్ధన్‌రావు, సభ్యులు మూడు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్, జ్ఞానం ఎంతైనా అవసరమ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు, పంచాయతీ సెక్రటరీ ఎం చంద్రకళ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై బాలికలకు అవగాహన

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సంతమాగులూరు సమగ్ర శిక్షా అభియాన్ సౌజన్యంతో ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు. అతిథులుగా ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్, సీడీపీఓ డి.సుధా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువులో ఉత్తమంగా రాణించాలంటే, ముందుగా ఆ విద్యార్థి ఆరోగ్యం, మానసిక స్థితి బాగుండాలని చెప్పారు. జిల్లా కెరీర్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ గేరా వినోల్య కుమారి మాట్లాడుతూ..బాలికలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అలాగే చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా మానసిక స్థైర్యం కోల్పోకూడదని ధైర్యం నింపారు. సీడీపీఓ మాట్లాడుతూ.. బాలికలు రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.శ్రీలక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ వల్లెం వెంకట్రావు, వైస్ ఛైర్మన్ బూదాల ఇంద్రజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి.ప్రమీలా, టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్యసమావేశం

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. మండల పరిషత్ అధ్యక్షులు తేళ్ళ నాగమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో సాధారణ అజెండాలోని అంశాలపై సభ్యులు తీర్మానాలు చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి సమావేశం ముగించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి యం.పి.టి.సీ సభ్యులు, సర్పంచ్‌లు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

చెత్త పోగులను తొలగించేది ఎప్పటికో..

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ శాఖల అధికారులు, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు సంయుక్త సహకారంతో పట్టణంలో ర్యాలీలు, మానవహారం, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర విజయవంతం కావాలంటూ ప్రతిజ్ఞలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సభలు సమావేశాల ద్వారా ప్రజలకు అధికారులు తెలియజేస్తున్నప్పటికీ రేపల్లె మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముఖద్వారం వద్ద, రేపల్లె సబ్ జైలు ప్రహరీ గోడ ప్రక్కన చాలా రోజులుగా చెత్తకుప్పలు వ్యర్థ పదార్థాలు వేరుకుపోయి కార్యాలయం లోపలికి వెళ్లే వారికి దర్శనమిస్తున్నాయి. ఆయా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు గాని, సిబ్బంది గాని, అధికారులు గాని పేరుకుపోయిన చెత్త కుప్పలు గురించి చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారే తప్ప కార్యాలయ ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచన ఇటు మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో భవిత, విద్యాశాఖ, వెలుగు, ఎన్ఆర్‌జిఎస్, హౌసింగ్ కార్యాలయ ఉద్యోగులకు అధికారులకు సిబ్బందికి అసలు పట్టినట్టే లేదు. దీని తొలగించాలని ఆలోచన సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులకు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పందులు, కుక్కలు చెత్తాచెదారాన్ని అపరిశుభ్రం చేయటంతో ఆ ప్రాంతమంతా కలుషితంగా కనిపిస్తూ ఉన్నది ఇప్పటికైనా ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది, అధికారులు మండల పరిషత్ కార్యాలయ, సబ్ జైలు మధ్యలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేచర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వేయి స్తంభాల గుడిలో లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకిలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా వెలుగొందుతున్న వేయి స్తంభాల దేవాలయంలో వింధ్యావాసిని అమ్మవారికి సోమవారం లక్ష కుంకు మార్చన నిర్వహించారు. అశ్వయుజ పౌర్ణమి సందర్భ ంగా ఆలయ అర్చకులు కంఠమనేని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో 180 మంది ముత్తైదువులు వింధ్య వాసిని అమ్మవారికి లక్ష కుంకుమార్చనపూజలు చేశారు. రిత్వికులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తుల పెద్ద ఎత్తున కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

పర్చూరు సీహెచ్‌సీకి స్వచ్ఛాంధ్ర అవార్డు

విశాలాంధ్ర-పర్చూరు : బాపట్లలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో పర్చూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు విశేష గౌరవం లభించింది. స్వచ్ఛత విభాగంలో అవార్డు విజేతగా ఎంపికైన నేపథ్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్యకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అవార్డును అందజేశారు. కలెక్టర్ ఆసుపత్రి పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరచడంలో సిబ్బంది కృషిని ప్రశంసిస్తూ, ప్రజారోగ్యంలో పరిశుభ్రతకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు. అవార్డు అందుకున్న వేడుకలో ఆసుపత్రి పారిశుద్ధ్య సిబ్బంది, హెడ్ నర్స్, ప్రముఖ వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య విభాగ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్య పరిష్కరించేందుకు కృషి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : మండలంలో ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ వద్ద ఉన్న సీమౌత్ ఆక్రమణకు గురి అవడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్న మత్స్యకారులను భాజపా నాయకులు పోతుల సురేష్ కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు భాజపా మద్దతు ఉంటుం దన్నారు. కలెక్టర్‌తో, భాజపా రాష్ట్ర అధిష్టానంతో, అవసరం అయితే ఢిల్లీ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అవసర మైతే ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు మువ్వల వెంకట రమణారావు, నాసిన మణి కుమార్, డాక్టర్ తాడివలస దేవరాజు, మత్స్యకార నాయకులు, వాడరేవు భాజపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ చెక్ రికార్డులను ఆర్డీఓ తనిఖీ

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సూపర్ చెక్ రికార్డులను ఆర్డీఓ రామలక్ష్మి మంగళవారం పరిశీలించారు. ఆరుంబాక, గూడవల్లి గ్రామాలలో నమో దైన రికార్డులను తనిఖీ చేసి సూపర్ చెక్‌లో వచ్చిన రైతుల పొలాలకు వెళ్లి రైతు పేరు, పంట రకము, పంట పేరు, విత్తిన తేదీ, సర్వే నెంబరు సరిగా ఉన్నాయో లేవో అని పరిశీలించి యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మండల పరిధిలో పంట నమోదు 80 శాతం మాత్రమే ఇంకా 20 శాతం నమోదు చేయ డం జరగలేదని ఆయన అన్నారు. ఇంకా సుమారు 25 00 ఎకరాలు పంట నమోదు జరగవలసి ఉందన్నారు. చేయించుకోవలసిన రైతులు ఈనెల 20వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకు లను కలిసి పంట నమోదు చేయించుకోవాలన్నారు. పాసు పుస్తకం రాణి రైతులకు మరియు నాన్ వెట్ ల్యాండ్ రైతులకు కూడా పంట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తహసీల్దార్ సిహెచ్ పద్మావతి వ్యవసాయ విస్తరణ అధికారులు, బి డీ రామకృష్ణ, కే ప్రియాంక, తూము ప్రేమ కుమార్ గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

వైభవంగా సాగర హారతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం వాడరేవు సముద్ర తీరంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మం విశిష్టత, సాగర హారతి గురించి వక్తలు ప్రసంగించారు. శివయ్యకు అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోతుల సురేష్, డాక్టర్ తాడివలస దేవరాజు, హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గం సమన్వయకర్త, జంజనం హేమ శంకర్, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రచారక్ బండారు జ్వాలా నరసింహం, కారంచేటి నగేష్ కుమార్, హిందూ చైతన్య వేదిక సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు : మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు మేకా ఆనంద్ కుమారి తెలిపారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలోని సమావేశం హాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలని చెప్పారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ అధికారి కె.భాస్కరరావు మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎరువుల కొరత ఏమీ లేదని చెప్పారు. రైతులు అవసరానికి మించి ఎరువులు స్టోర్ చేయొద్దని సూచించారు. పొగాకు పంటను పూర్తిగా ప్రభుత్వం నిషేధించిందని రైతులెవరూ పండించోద్దని చెప్పారు. పొగాకు కొనుగోలు షెడ్యూల్ నిర్వహించినప్పుడు రాలేని రైతులు కూడా తమ పొగాకును మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని సూచించారు. మండలంలో సాగుచేసిన రైతులు తమ పంటలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం అందించే రాయితీలు, గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఇది కౌలు రైతులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ అరుణ మాట్లాడుతూ పసుపోషకులు తమపశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలని చెప్పారు. ముద్దవ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. దానా అవసరమైన రైతులకు రాయితీపై అందజేస్తామని చెప్పారు. ఎంఈఓ-1 శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకూడదు అని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో కొసనా సత్యనారాయణ, ఏ.ఈ.పి ఆర్ శ్రీనివాసరావు, సిడిపిఓ సుభద్ర, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఏపీవో రమేష్, వైస్ ఎంపీపీ కోట ప్రసన్న, వివిధశాఖల అధికారులు , ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

బాలికలకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-సంతమాగు లూరు : రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు సంత మాగులూరు ఆధ్వర్యంలో ఏల్చూరులోని కేజీబీవీ స్కూలు బాలికలకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. సీడీపీఓ డి.సుధా అధ్యక్షతన అతిథులుగా ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ హాజరయ్యారు. ముందుగా 8,9,10వ తరగతి చదువుతున్న బాలికలకు పోషణ్, పోషకాహారం గురించి నాలుగు జట్లుగా విభజించి పోటీలు ఏర్పాటు చేశారు. సీడీపీఓ, ఉపాధ్యాయురాలు సునీత, బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష కౌన్సిలర్ వినోలియా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన జట్టుకు ఎంఈవోల చేతులు మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీలా, ఏల్చూరు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత ప్రమాణాలు

విశాలాంధ్ర-కారంచేడు : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతా ప్రమాణాలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోనట్లుగా అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి అన్నారు. మంగళవారం స్వర్ణ గ్రామంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక కీలకమైన విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.అలాగే పాఠశాల భవనాలు, తరగతి గదులు, సాంకేతిక పరికరాలు, డిజిటల్ క్లాస్రూమ్లు వంటి ఆధునిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. విద్య నాణ్యతను పెంపొందించే దిశగా టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లు, మానిటరింగ్ వ్యవస్థలు, విద్యార్థుల ప్రతిభా వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని శ్రీహరి పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి సాధికారతే మా లక్ష్యం. ప్రతి ఇంటా మంచి విద్య – ప్రతి పిల్లడికి సుస్థిర భవిష్యత్' అనే అజెండాతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తిరుమలశెట్టి శ్రీహరి స్పష్టం చేశారు.

సీజేఐపై దాడి, రాజ్యాంగంపై సనాతన దాడే

- దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర - చీరాల : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్. గవాయ్పై కోర్టు ప్రాంగణంలోనే న్యాయ వాది బూటు విసరడం భారత రాజ్యాంగంపై జరి గిన సనాతన దాడి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తీవ్ర ంగా ఖండించారు. మంగళవారం చీరాల దళిత మహాసభ కార్యాలయంలో అధ్యక్షులు మాచవరపు జూలియన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగేం ద్రరావు మాట్లాడుతూ 71 ఏళ్ల సుప్రీం లాయర్ రాకేష్ కిషన్ ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రేరేపితుడై చీఫ్ జస్టిస్ గవాయ్ను అవమానించాడని ఆరోపించారు. మధ్య ప్రదేశ్లోని ఖజురహో ఆలయ సముదాయంలో విష్ణు విగ్రహ పునరుద్ధరణకు సంబంధించిన పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ వ్యాఖ్యలపై అసంతృప్తితోనే రాకేష్ కిషన్ ఈ దాడికి పాల్పడ్డాడని చెప్పారు. తనను నిందు కోర్టులో అవమానించినా, చీఫ్ జస్టిస్ గవాయ్ విచారణ కొనసాగించమని లాయర్లను కోరటం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమని ప్రశంసించారు. రాకేష్ కిషన్ను పోలీసులు బయటకు తీసుకెళ్తున్నప్పుడు, సనాతన ధర్మ కా అప్మాన్ నహీ సహేగా హిందూస్తాన్ అని కేకలు వేయడం లౌకిక భారతదేశంలో పెరుగుతున్న సనాతన అరాచకానికి నిదర్శనమని విమర్శించారు.మే 18, 2025న గవాయ్ ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన తర్వాత మహారాష్ట్రకు తొలిసారి వెళ్లిన సందర్భంగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీలు ఆయన కార్యక్రమానికి హాజరు కాలేదని గుర్తుచేస్తూ, ఇది కుల వివక్షతో కూడిన నిర్లక్ష్యం అని నీలం నాగేంద్రరావు మండిపడ్డారు. చీఫ్ జస్టిస్ బీఆర్. గవాయ్పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషన్ను ఉగ్రవాద నిరోధక చట్టం (యు.ఎ.పి.ఎ.) కింద అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈభారత రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడిగా పరిగణించి, దేశంలోని దళిత-బహుజనులు ఆందో ళన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.మోదీ పాలనలో మతోన్మాదం తీవ్రరూపం దాల్చిందని, ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఉన్న ఫాసిస్ట్ శక్తులు దళిత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం బీజేపీ- ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమని నీలం ఆరోపించారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, బాపట్ల జిల్లా ఎంఎస్పీఎస్ అధ్యక్షులు తేళ్ల జయరాజు, దళిత నాయకులు కాకుమాను రవి, గొర్రెముచ్చు ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామంలో తాగునీటి చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ వివినోద్ కుమార్కు గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. అనంతవరం గ్రామంలో జరిగిన జిఎస్టి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కలెక్టర్ ను కలిసి అర్జీలు అందజేశారు. గ్రామంలోని హిందూ స్మశానవాటిక, ముస్లిం స్మశాన వాటికలు ప్రహరీ నిర్మించాలని, గ్రామంలోని , బంగారమ్మ చెరువు, బండోడి కుంట చెరువు,రెండు మంచినీటి చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, కోరారు. ఎస్సీ స్మశాన వాటికకు దాతలు ఇచ్చిన స్థలానికి రెవెన్యూ క్లియరెన్స్ వెంటనే ఇప్పించాలని విజ్ఞాపన పత్రాలు అందించారు. రైతులకు, ఖరీఫ్, రబీ పంటలకు తగినంత యూరియా అందించాలని కోరగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు కొరటాల వీరయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి సహకారం హర్షణీయం

విశాలాంధ్ర-కర్లపాలెం : గ్రామాల అభివృద్ధికి అధికారుల సహకారం హర్షణీయం అని నల్లమోతువారి పాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబ శివరావు తెలిపారు. నల్లమోతు వారిపాలెం గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో అమలు చేయబడుచున్న మంచి నీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మంచి నీటి చెరువు లేనందువలను సుమారు మూడు కిలోమీటర్ల దూరం నుంచి వాటర్ ట్యాంక్ లోకి మంచి నీరు ఎక్కించుకొని గ్రామస్తులకు సరఫరా చేయటం ఇబ్బంది కరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, డి ఈ శ్రీనివాసరావు, ఏ ఈ మంజూర్ బాషా, సెక్రటరీ షేక్ షాహీన్, జనసేన నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యం కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి యోగక్షేమాలు చూడటం మనందరి బాధ్యత అని ఆర్డీవో గ్లోరియా అన్నారు. ఈస్ట్ బాపట్ల గ్రామ సచివాలయం లో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులైన క్లాప్ మిత్రాలకు నూతన ఏకరూప దుస్తులను, కొబ్బరి నూనె, సబ్బులు, రక్షణ కిట్లను గ్లోరియా పంపిణీ చేశారు.ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ తరుపున క్లాప్ మిత్రాలకు,పంచాయతీ సిబ్బందికి సంవత్సరంలో రెండు సార్లు యూనిఫాంతో పాటు నెలకు ఒక్కొక్కరికి పదివేలు వేతనం ఇవ్వడం అభినందనీయం అని ఆర్డీవో గ్లోరియా అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల ఎంపిడిఓ బి.బాబురావు, తహశీల్దార్ సలీమా, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి అత్యాచార

నిందితుడికి జీవిత ఖైదు

- తీర్పు ఇచ్చిన ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ
- మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర-బాపట్ల : రెండేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ తీర్పు వెల్లడించారు. 2021 సంవత్సరం జనవరి 1న బాపట్ల జిల్లా మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పతుల కాలనీలో నివాసం ఉంటున్న దంపతుల 2 సంవత్సరాల వయసు గల కుమార్తెను అదే ప్రాంతానికి చెందిన 28 సంవత్సరాల వయస్సు గల గురజాల మహేష్ బాలికను ముద్దాడుతూ మచ్చిక చేసుకొని అద్దంకి రోడ్డులోని సిటీ కేబుల్ ఆఫీసు పొలాలలోకి తీసుకొని వస్త్రాలు తొలగించి అత్యాచారానికి పాల్పడుతుండగా అక్కడికి వెళ్ళిన వారిని చూసి ముద్దాయి మహేష్ అక్కడ నుండి పారిపోయాడు. అదే రోజు సాయంత్రం మేదరమెట్ల పోలీస్ స్టేషన్ లో మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టులో కేసు విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదే శాల మేరకు, చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ పర్యవేక్షణలో అద్దంకి రూరల్ సీఐ డి మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్.ఐషేక్ మహమ్మద్ రఫీ, కోర్ట్ లైజనింగ్ సిబ్బంది స్వామి, కోర్టు విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్స్ యం. వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పి.వి.నారాయణలు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితుడిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించారు. వాదోపవాదనలు విన్న ప్రత్యేక ఒంగోలు ఫోక్సోకోర్టు న్యాయమూర్తి కె. శైలజముద్దాయికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష రూ.12వేలు జరిమానా విధిస్తు సోమవారం తీర్పు వెలువరించారు. మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 3 లక్షల నగదు పరిహారం చెల్లించేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వెలువరించిన తీర్పు దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. నిందితులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిపీని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలో జీఎస్టీ సూపర్ సేవింగ్స్పై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజుతోట గ్రామంలో జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు సేవా కేంద్రంలో మంగళవారం జరిగిన సూపర్ జి.ఎస్.టి. సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం లో బాపట్ల ఆర్డీవో గ్లోరియా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ సలీమా, ఎంపిడిఓ బాబు రావు, తాతా జయప్రకాష్ నారాయణ, ఎంఇవోలు నిరంజన్, ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ , పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సీజేఐ బీ.ఆర్. గవాయి పై
దాడి చేసిన మనువాద న్యాయవాదిని శిక్షించాలి

● ఆంధ్ర మాల్యాద్రి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-టంగుటూరు : దళితుడైనందుకే సుప్రీంకోర్టు సిజెఐ బి.ఆర్. గవాయ్ పై సనాతన ధర్మాన్ని అవమానించారంటూ చెప్పుతో న్యాయవాది కిషోర్ రాకేష్ దాడికి యత్నించారని, దాడికి పాల్ప డిన మతోన్మాద, మనువాద న్యాయవాదిని కఠిన ంగా శిక్షించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సెంటర్ ఆఫ్ ఇండి యన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టంగుటూరు బొమ్మల సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు రాము అధ్యక్షత వహించగా కార్యక్ర మానికి విచ్చేసిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ దళిత, గిరిజనులు ఏ స్థాయిలో ఉన్నా మతోన్మాదుల నుండి, మను వాదుల నుండి పరంపరంగా అవమానాలు జరుగు తూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం సీజేఐపై చెప్పుతో దాడి చేయడం అంటే సనాతన పేరుతో నాగరికతను ధ్వంసం చేసే చర్యగా ఉందని అభివర్ణించారు. ఈ దాడి దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకునేలా ఉందని విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా సిజెఐ బి.ఆర్.గవాయ్ తన విధులు తాను నిర్వహిస్తున్న క్రమంలో న్యాయవాది ముసుగులో దాడి చేయడం ఇది ముమ్మాటికి మతోన్మాద చర్యగా పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా సుప్రీంకోర్టు సూచించిన ఫలితంగానే రాజ్యాంగంలో మొదటి ఆర్టికల్‌తో పాటు ఆర్టికల్ 42, ఆర్టికల్ 44లు రాజ్యాంగ సవర ణలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అత్యున్నత పదవిలో ఉన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి గవాయ్‌పై చెప్పుతో దాడి చేసేం దుకు ప్రయత్నం చేసిన మతోన్మాది కిషోర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు వేసు పోగు మోజెస్, గడ్డం సాల్మన్, జి. అంకయ్య, ఎమ్. యానాది, సీఐటీయూ నాయకులు డి. తిరు మల రావు, టీ. పాపారావు పాల్గొన్నారు.

నేడు ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా చిట్టెం ప్రసాద్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నగర పరిధిలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రమాణ స్వీకార వేడుక జరగనుంది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో ఏఎంసీ పాలక మండలి ప్రమాణ స్వీకారానికి తరలిరానున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌కు మొదటి నుండి చిట్టెం ప్రసాద్ వెన్నుదన్నుగా నిలిచారు. జనసేన ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు. రియాజ్ వెంటే ఉండి జిల్లాలో పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు. చిట్టెం ప్రసాద్ కష్ట పడే తత్వాన్ని గుర్తించిన జనసేన అధిష్టానం ఏఎంసి వైస్ ఛైర్మన్గా నామినేటెడ్ పదవి లకేటాయించింది. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనతో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సిఫారస్సుతో జనసేన అధినేత, డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశీస్సులతో నేడు చిట్టెం ప్రసాద్ ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగహనా కార్యక్రమాలలో భాగ ంగా మండల పరిషత్ అభివృద్ధి అధికా రుల ఆధ్వర్యంలో విద్యాశాఖ తరపున మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో అవగహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టీ. రవికుమార్ పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీడీవో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలో వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విద్యార్థులకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధుల సమ క్షంలో సర్టిఫికెట్లు, ప్రైజ్‌లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలలో, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, జియస్టీ, టి ఏడుకొండలు, మండల విద్యాశాఖాధికా రులు టి. రవి, ఈ.వి. రమణయ్య,, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం మంచి విద్య పై అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల: మానసిక ఆరోగ్యమేతో మంచి విద్య పొంద వచ్చని జిల్లా కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ చెరు కూరు పద్మ అన్నారు. మంగ ళవారం మండలంలోని పంధువ నాగులవరం గ్రామంలోనీ జిల్లా పరిషత్ హైస్కూలు నందు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా మంచి ఆరోగ్యం-మంచి విద్య వల్ల మానసిక స్థిరత్వం" అనే అంశంపై ప్రత్యేక అవ గాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్య ంగా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, ధ్యానం, ఫిజికల్ ఫిట్నెస్ ప్రాముఖ్యతపై విశదీకరిం చారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, పిల్లల్లో సానుకూల ఆలోచనలు పెంపొందించే దిశగా ఈ కార్యక్ర మం దోహదపడిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కే. అబ్రహాం, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో విద్యార్థులకు మేలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జీఎస్టీ పన్నుల స్లాబులను తగ్గించడం ద్వారా విద్యార్థులకు ఎన్నో ప్రయో జనాలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధి కారి రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన. వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. నూతన జీఎస్టీ పన్నుల వల్ల కలుగుతున్న లాభాలను విద్యా ర్థులకు వివరించి అవగాహన కల్పించారు. మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తున్నందున విద్యార్థులు నూరు శాతం పాఠశాలలోనే భోజనం చేస్తున్నారని మంచి పౌష్టికాహారం అందిస్తు న్నామని ఇన్ ఛార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన
మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం మంగళవారం జరిగి ంది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీల కులు కదిరి బాబురావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, విద్యా, వైద్య, సంక్షేమ రంగాలను నీరుగార్చారని ,కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ఎండగట్టాలని, అలాగే వైసీపి చేపట్టబోయే కార్యక్ర మాల అమలు కార్యాచరణ, పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలు గురి ంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశనిర్దేశం చేశారని కదిరి బాబురావు తెలిపారు.

డ్రోన్ ద్వారా స్థానిక ఎస్సై, సీఐ పరిశీలన

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని 16 నెంబర్ జాతీయ రహదారిపై నిఘా నేత్రమైన డ్రోన్ కెమెరా ద్వారా టోల్గేట్ వద్ద పరిసరాలను పరిశీలించి అసాం ఘిక కార్యకలాపాలకు తావు లేకుండా డ్రోన్ కెమెరా ద్వారా ముందు బాబు లను గుర్తించే పనిలో డ్రోన్ కెమెరాను ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా టోల్గేట్ వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా తాగుబోతులు గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తున్నారు. భద్రత విషయంలో ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్‌ను ఉపయోగించి సేఫ్‌గా గమ్యస్థానానికి చేరే విధంగా ఉండాలని ఈ సందర్భంగా సింగరాయ కొండ సీఐ హజరత్తయ్య వాహనదా రులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు అదేవిధంగా టోల్గేట్ వద్ద అపరిచితులు డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం రావడంతో ఆర్టీవో వారి బృందం కలిసి టోల్గేట్ వద్ద పరిశీలించారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మానసిక సమస్యల నుండి ఆరోగ్యాన్ని రక్షించుకో వాలంటే సరైన మార్గం వ్యాయమ మని ఎంఈఓ జె ప్రసాదరావు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లోని సిఎస్‌పురం కెజిబివి విద్యాలయంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఆధ్వర్యంలో మంగళవారం శ్వాస వ్యాయమం, వ్యాయామం అనే అంశంపై ప్రత్యేక కార్యక్ర మం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి జె ప్రసాదరావు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో సమా నంగా ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థినీలు ప్రశాంతతను పెంపొందించుకొ నుటకు కొన్ని మార్గదర్శకాలను నేర్చుకోవాలి ఒత్తిడి నుండి విముక్తి పొందడ ంలో వ్యాయామం, ధ్యానం శ్వాసక్రియ వంటి పద్ధతులు ముఖ్యమైన పాత్ర పోషించి మనసును ప్రశాంతంగా ఉంచేందుకు సహాయపడే సాధనాలు కనుక ప్రతిరోజూ వ్యాయమం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గించుకోవచ్చని, దాంతో ఏకాగ్రత పెంపొందించి చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు.మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శ్వాస వ్యాయమాల ప్రాధాన్యతను నేర్చుకున్నారు విద్యార్థినీలకు వివిధ శ్వాస వ్యాయామ పద్ధతులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఫ్యాప్టో పోరుబాట విజయవంతం

హర్షం వ్యక్తం చేసిన యూటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విజయవాడలో ధర్నా చౌక్‌లో మంగళవారం జరిగిన ఫ్యాప్టో పోరుబాట విజయవంతమైందని యుటిఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారిశెట్టి వెంకటరామయ్య,షేక్ పాదుషా తెలిపారు. ధర్నా కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని వారు అన్నారు. పిఆర్సి కమిటీని వెంటనే నియమించి ఉద్యగులకు 30% ఐ. ఆర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు జి. వేమనారాయణ కోశాధికారి కె. వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు జె. వెంకట్రావు మానం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - కనిగిరి : వాల్మీకి మహర్షి జీవితం ఈ సృష్టి ఉన్నంతకాలం మనందరికి స్ఫూర్తినిస్తుంది. పవిత్ర రామా యణ ఇతిహాస రచయిత వాల్మీకి మహర్షి జయంతి సంద ర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కనిగిరి పట్టణం గార్ల పేట రోడ్డులోని వెంకటేశ్వర్ల స్వామి దేవస్థానం వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామ రాజు, బీసీ సీనియర్ నాయకులు దేవరాజుగట్టు శివ కాశయ్య, బొప్పరాజు వెంకట సుబ్బారావు, వాల్మీకి బోయ సంఘం నాయకులు వల్లేపూ వెంకటే శ్వర్లు, స్టేట్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గడ్డి నరసింహులు, టిడిపి పట్టణ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాల్, కండ్లగుంట గురుప్రసాద్, డి. వెంకట్రావు,గడ్డి వెంకట సుబ్బులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జీఎస్టీతో మెరుగైన ఫలితాలు పొందవచ్చని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. మంగళవారం జీఎస్టీ పై అవగాహనా ర్యాలీ నిర్వహి ంచారు. మండల కేంద్రమైన వెలిగండ్ల జిల్లా పరిషత్ హై స్కూలు, కస్తూర్బా స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు జీఎస్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు, పెయింటింగ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన వెలిగండ్ల పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. వినియోగదారులకు దుకాణదారులకు సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ పై పాంప్లెట్స్ పంచుతూ అవగాహన కల్పించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 08 | అక్టోబరు | 2025

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి అత్యంత హేయం

– సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర – బాపట్ల : సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి డిఆర్.గవాయ్ పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని, ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందన్నారు. ఇది భారత రాజ్యాంగం పై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని దాడికి పాల్పడిన వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయవ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాతంత్ర వాదులు ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించాలన్నారు.

తెనాలి బస్సులను ఖాదర్ ఖాన్ సెంటర్ వరకు నడపాలి

విశాలాంధ్ర – చెరుకుపల్లి : తెనాలి నుండి చెరుకుపల్లి వరకు వచ్చే బస్సులు ఐలాండ్ సెంటర్ వరకు వచ్చి తిరిగి వెళ్ళటం వలన దానికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఖాదర్ ఖాన్ సెంటర్ వాసులు నిత్యం ఇంత దూరం నడవడా నికి పలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ ఎమ్మెల్యే నాయకులు మరివాడ వెంకట్రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 140 మంది గ్రామస్తుల సంతకాలు సేకరించి తెనాలి డిపో సూపరెంట్ గారిని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది అన్నారు. ఈ విషయమై గత నెల 15వ తేదీన డిపో మేనేజర్‌కు అర్జీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎలాంటి ఫలితం లేద న్నారు. బస్సు ఎక్కేందుకు వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు, పసిపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సమస్యను పరిష్కరించాల్సి ందిగా కోరుకుంటూ మంగళవారం తెనాలి డిపోలో అధికారులను కలిశామన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ సేవా సమితి అధ్యక్షులు గండే సాంబశివరావు, ఒరుగంటి వీరప్రసాద్, చింత క్రింద వెంకట సాంబశివరావు, తన్నీరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ ఫ్యాప్టో పోరుబాట

విశాలాంధ్ర–చీరాల రూరల్ : ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విజయ వాడలో నిర్వహించిన సభలో చీరాల ఎస్టీయు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దు చేయాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని, పీఆర్సీ కమీషన్‌ను యమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పోరుబాట కార్య క్రమంలో చీరాల ఎస్టీయూ నాయకులు ప్రభాకరరావు, యేసు రత్నం, వెంకటేశ్వర్లు, రాజకుమార్, సుబ్బారెడ్డి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ అమలులో అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర–కర్లపాలెం : జలజీవన్ మిషన్ అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అధికారుల అంచనాల ప్రకారమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జల జీవన్ మిషన్ కోసం కొత్త నందాయపాలెం గ్రామానికి షుమారు రూ.26.50 లక్షలనిధులు మంజూరు చేసినప్పటికీ, గ్రామంలో నీటి కుళాయిలు బిగించలేక పోవటానికి కారణం కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని దుయ్యబట్టారు. జలజీవన్ మిషన్ ఆరంభం నుంచి ప్రజా ప్రతినిధిగా ఎన్నోసార్లు అడిగినా అధికారులు సరైన సమాధానాలు ఇవ్వకుండా, పదేపదే గ్రామ సభలలోనూ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాలలో అడుగుతున్నందుకు 2సంవత్సరాల తరువాత ఇప్పుడు వచ్చి పొంతన లేని సమాధానాలు చెప్పటం బాధాకరమని విచారం వ్యక్తపరిచారు. సెక్రెటరీ మురళిరెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర–బాపట్ల : మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకుని అధికారులంతా జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేసే మంచి అవకాశం మనకే దక్కిందని కలెక్టర్ చెప్పారు. ప్రతిరోజు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అధికారులంతా ఒక కుటుంబంగా భావించి మెలగాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోనూ అధికారులు కలిసి పనిచేయాలన్నారు. అందు బాటులో ఉన్న వనరులు, జిల్లాలోని ఉద్యోగులను సమర్థంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకుంఠిత దీక్ష, జీవితం మారాలనే ఆలోచన కృషి ఆయనను మహర్షి వాల్మీకిగా చేసిందని ఆర్డీఓ పి.గ్లోరియా చెప్పారు. ఎన్నో కావ్యాలు రచించి, భరత జాతికి అందించారన్నారు. నేటి సమాజానికి ఆయన మార్గదర్శిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జునరావు, బి సి సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి స్ఫూర్తితో ధర్మబద్ధంగా పయనిద్దాం

– జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర–బాపట్ల : వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ధర్మబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని తెలిపారు. యుగాలు మారినా సైతం రామాయణం ఇచ్చే ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతి మనిషిలో ఉన్న చెడును తొలగించి మంచి దారిలో నడిపించే శక్తి వాల్మీకి రచనలో ఉందని ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షిని "ఆది కవి"గా, రామాయణాన్ని "ఆది కావ్యం"గా పరిగణించారన్నారు. రామాయణం ద్వారా మానవ సంబంధాలు, కుటుంబ విలువలు, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని సమాజానికి అందించారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. రామాయణ స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకోవాలని, ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. సీఐ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్ గార్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన కెరటాల స్మారక సంచిక కలెక్టర్‌కు అందజేత

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బడుగు వర్గాల సంక్షేమ సారథి నిజాయితీ, నిస్వార్థానికి మారు పేరైన ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్.శంకరన్ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన కెరటాలు ప్రచురించిన స్మారక సంచికను మంగళవారం ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకతోటి బాబు రావు జిల్లా కలెక్టర్‌కి అందజేశారు.

ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలవ
పూడికతో రైతులు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర–చీరాల: ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలవ పూడిపోవడ తో స్థానిక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట భూములలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండటంతో పంటలు దెబ్బతింటు న్నాయని, ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ పరిధిలోని రైతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈకాలవ పరిధిలో సుమారు 12 గ్రామాలు ఉండగా, దాదాపు 20 వేల ఎకరాల వ్యవసాయ భూములు ఈ కాలవపై ఆధారపడి ఉన్నాయని, 1972లో ఇంజినీరింగ్ విభాగం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలవ నిర్మించబడిందని, ఆ సమ యంలో రైతులు తమ సొంత భూములను ఈ కాలవ కోసం ఇచ్చినట్లు రైతులు తెలిపారు.అయితే, కాలవ సముద్ర మౌత్ వద్ద పూర్తిగా పూడిపోవడ తో ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలల్లో వర్షాల సమయంలో పంటలు మునిగిపోతున్నాయని వారు వివరించారు. ఈ సమస్యపై ఇప్పటికే బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ నం. బి.పి.టి.202506302924 (30-06-2025)తో, అలాగే చీరాల డ్రైనేజీ ఇంజినీర్ కార్యాలయానికి 25-06-2025న వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమం కోసం
నిరంతరం పనిచేసిన ఎస్ఆర్ శంకరన్

విశాలాంధ్ర–బాపట్ల : సుపరి పాలన, ప్రజా సంక్షేమం కొరకు నిరంతరం పనిచేసిన మంచి ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఎస్ ఆర్ శంకరన్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలోని ఎస్.ఆర్. శంకరన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఎస్ ఆర్ శంకరన్ జీవితంపై ఫుడ్ సైన్స్ కళాశాలలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు, జ్ఞాపికలను అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా శంకరన్ స్ఫూర్తితో కలిసి పనిచేయా లని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో విధులు నిర్వహించాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. జీవితకాలం పేదల కొరకు పని చేశారని అభివర్ణించారు. మానవతా విలువలతో పనిచేసిన గొప్ప ఐఏఎస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డా.పి సి సాయిబాబు తెలిపారు. నిజాయితీ, నిస్వార్థం, నిరాడంబరతలకు ప్రతిరూపంగా శంకరన్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. పరిపాలన వ్యవస్థ ప్రజలకు చేరువయ్యేలా కృషి చేశారన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో విధులు నిర్వహించారని అభినందించారు. కలెక్టరేట్ ఏఓ మల్లికార్జున రావు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సభ్యులు జీవి, మానం అప్పారావు, కరణం రవీంద్ర, బందా బాబు, ఫుడ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వినోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై
దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : సుప్రీం కోర్టు దైనందిన కార్యకలాపాలో నిమగ్నమై ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయి పై రాకేష్ అనే న్యాయవాది బూటు, పేపర్ రోల్ విసరడం హేయమైన చర్య అని పట్ల సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలోనే అత్యంత జయప్రదంగా ప్రజాస్వామ్యము భారతదేశములో పరిడవిల్లడానికి భారత రాజ్యాంగం ప్రధానమైనదన్నారు. ప్రపంచంలో దేశాల రాజ్యాంగ సగటు ఆయువు 17 సంవత్సరాలు మాత్రమే కాని భారత రాజ్యాంగము 75 సంవత్సరాలుగా చక్కగా పనిచేస్తుందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పరిరక్షిస్తుందన్నారు. ఆ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద అటువంటి దాడి జరగటం చాలా హేయమైన చర్య సమాజవాది పార్టీ ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు భారత్ రాజ్యాంగమును న్యాయ వ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు కాండ్రు శరత్ కుమార్ కొమ్మన బోయిన ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.